ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
MHR TV
మెదక్ | సంపుటి: 19 సంచిక: 01 | మంగళవారం, 02 సెప్టెంబర్ 2025 | పేజీలు: 06 | వెల: రూ.1
Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com

# వరద సహాయక చర్యల్లో వేగం పెంచండి

## సమగ్ర నివేదిక సమర్పిస్తే కేంద్రం దృష్టికి తీసుకెళతా: సీఎం రేవంత్



- తీవ్ర నష్టం వాటిల్లిన జిల్లాలకు వెంటనే ఇస్తాం
- సమగ్ర వివరాలతో రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలి
- కేంద్ర సాయం కోరేందుకు ఢిల్లీకి ఉప ముఖ్యమంత్రి బృందం
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి
- ఎస్డీఆర్ఎఫ్ నిధులను ఖర్చు చేయకపోవడంపై ఆగ్రహం

**హైదరాబాద్ ప్రజాస్వరం:**
ఇటీవలి భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలకు మరమ్మతులు చేపట్టడంతో పాటు విద్యుత్ సబ్ స్టేషన్ల పునర్నిర్మాణం పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర విపత్తు ఉపశమన నిధులు (SDRF) నిధులున్నా నిబంధనల ప్రకారం వాటిని వ్యయం చేయడంలో అలసత్వం చూపడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ వర్షాలు, వరదలతో తలెత్తిన పరిస్థితులు, ఆయా ప్రాంతాల్లో వాటిల్లిన నష్టాలపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వరదల సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు, పశువులు కోల్పోయిన కుటుంబాలకు తక్షణమే పరిహారం విడుదల చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. గతేడాది ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వర్షాలతో వాటిల్లిన తీవ్ర నష్టానికి కేంద్రం నుంచి రావలసిన సహాయం అందకపోవడంపై ఆరా తీసిన ఆ వివరాలతో పాటు ప్రస్తుత వరదల నష్టానికి సంబంధించిన వివరాలతో సమగ్రమైన నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని బృందం ఈ నెల 4 వ తేదీన ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి ఆ రెండు నివేదికలకు అందజేస్తుందని చెప్పారు. వరదల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 257 ..మిగతా 2లో



# ఆ ఇద్దరి వల్లే కేసీఆర్‌కు మరక

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు
- వారిద్దరు తనపై ఎన్నో కుట్రలు చేశారన్న కవిత
- రేవంత్‌తో వారికి లోపాయికారి ఒప్పందం ఉందని ఆరోపణ
- కాళేశ్వరం అంశంలో హరీశ్, సంతోష్‌రావుల పాత్ర
- మెఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది.. వారి వెనుక సీఎం రేవంత్ ఉన్నారు..
- వారిని కాపాడుతూ కేసీఆర్‌ను బద్నాం చేస్తున్నారు
- నాన్నపై సీబీఐ ఎంక్వైరీ పడిన తర్వాత పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత?

**హైదరాబాద్, ప్రజాస్వరం:**
పార్టీ అధినేత పక్కన ఉంటూ ఆయన పేరు చెప్పుకుని అనేక రకాలుగా లబ్ధి పొందిన వారు చేసిన చెత్త పనుల వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాళేశ్వరం అంశంలో కేసీఆర్‌కు అవినీతి మరక అంటడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌రావుతో పాటు కాంట్రాక్టర్ మెఘా కృష్ణారెడ్డి పాత్ర ఉందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో మేజర్ పాత్ర ఉన్నందునే ఐదేళ్ల పాటు నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావును రెండోసారి ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ దూరంగా పెట్టారన్నారు. అమెరికా పర్యటన నుంచి సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న ఎమ్మెల్సీ కవిత.. సాయంత్రం తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

**ఇలాగైతే పార్టీ ఎలా ముందుకు పోతుంది?**
'కేసీఆర్‌కు అవినీతి మరక అంటడానికి, ఆయనపై ఆరోపణలు రావడానికి కారకులెవరో ..మిగతా 2లో

# కాంగ్రెస్‌కు అల్లోల షాక్!

- గులాబీ పార్టీని వదిలినందుకు బాధగా ఉందన్న ఇంద్రకరణ్ రెడ్డి
- బీఆర్ఎస్‌ను వీడటంపై మాజీ మంత్రి అల్లోల ఆవేదన
- ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా లేనని వ్యాఖ్య
- ప్రజలకు కాంగ్రెస్ పనుల గురించి చెప్పలేకపోతున్నానన్న అల్లోల



02

# మోదీకి దొంగతనాలు అలవాటే: ఖర్గే


- ప్రధాని మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఫైర్
- 'ఓట్ల చోరీ' ద్వారా బీహార్ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్న ఆరోపణ
- ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- త్వరలోనే డబుల్ ఇంజన్ ప్రభుత్వం కూలిపోతుందని జోస్యం
- పట్నాలో 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సభలో ప్రసంగం




02

# కాళేశ్వరంపై మా పోరాటం ఫలించింది

- బీఆర్ఎస్ బాధ్యత వహించాల్సిందే
- కాళేశ్వరంపై బీజేపీ వైఖరే సరైంది
- బీఆర్ఎస్‌ను కాపాడేందుకే కాంగ్రెస్ చర్యలు ఆలస్యం
- వెంటనే సీబీఐ విచారణకు లేఖ పంపాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, ప్రజాస్వరం**
కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై తమ పార్టీ బీజేపీ మొదటి నుంచి అనుసరిస్తున్న వైఖరే సరైందని మరోసారి స్పష్టమైందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు బీఆర్ఎస్ పూర్తి బాధ్యత వహించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.ఈ అంశంపై ఈరోజు ..మిగతా 2లో



# భారత్ ఉత్పత్తులపై అమెరికా భారీ సుంకాలు


- టారిఫ్‌ను 9 నుంచి ఏకంగా 59 శాతానికి పెంపు
- పరిశ్రమపై ప్రభావం ఉండదంటున్న వ్యాపారులు
- అమెరికాకు జరిగే మొత్తం ఎగుమతుల్లో 8-9 శాతమేనని వెల్లడి
- వియత్నాం, తైవాన్లతో పోలిస్తే భారత ఉత్పత్తుల పోటీతత్వంపై ప్రభావం
- పరిశ్రమను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించాలని విజ్ఞప్తి

02

# మోదీ-పుతిన్ దోస్తీ

## చైనా సోషల్ మీడియాలో ఇదే టాప్ ట్రెండింగ్

- ఎస్‌సీఓ సదస్సులో మోదీ, పుతిన్‌ల స్నేహంపై చైనాలో జోరుగా చర్చ
- ప్రధాని మోదీ కోసం 10 నిమిషాలు వేచి చూసిన రష్యా అధ్యక్షుడు పుతిన్
- ద్వైపాక్షిక సమావేశానికి ఒకే కారులో ప్రయాణించిన ఇరు దేశాధినేతలు
- వీబో, బైడులో "పుతిన్ కారులో మోదీ" టాప్ సెర్చ్
- టియాంజిన్ డిక్లరేషన్‌తో ముగిసిన 25వ ఎస్‌సీఓ సదస్సు



**షాంఘై, ప్రజాస్వరం**
షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు కంటే భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య ఉన్న స్నేహబంధమే చైనాలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. సోమవారం చైనాలోని ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వీరిద్దరి సాన్నిహిత్యానికి సంబంధించిన అంశాలే టాప్ ట్రెండింగ్‌లో నిలవడం విశేషం. చైనాలో అతిపెద్ద సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన 'వీబో'లో సోమవారం ..మిగతా 2లో

# రికార్డు స్థాయికి బంగారం ధర

- తులం బంగారం ధర రూ.1,05,000 దాటిన వైనం
- కిలో వెండి ధర రూ.1,26,000కు చేరువ
- అంతర్జాతీయ పరిణామాలే ధరల పెరుగుదలకు కారణం
- పండగల వేళ కొనుగోలుదారులపై పెను భారం
- ధరలు మరింత పెరగొచ్చని నిపుణుల అంచనా



**హైదరాబాద్, ప్రజాస్వరం**
దేశీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలు సరికొత్త చరిత్ర సృష్టించాయి. పసిడి ధర చుక్కలనంటి, 10 గ్రాముల (తులం) బంగారం ధర ఏకంగా రూ.1,05,000 మార్కును అధిగమించింది. మరోవైపు వెండి ధర కూడా రికార్డు స్థాయిలో ..మిగతా 2లో

# కాళేశ్వరంపై మా పోరాటం ఫలించింది

మొదటిపేజీ తరువాయి



ఆయన మాట్లాడుతూ, కాళేశ్వరం అవినీతిపై తాము మొదటి నుంచి సీబీఐ విచారణ కోరుతున్నామని గుర్తుచేశారు. అయితే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌ను కాపాడే ఉద్దేశంతోనే ఇన్నాళ్లూ చర్యలు తీసుకోవడంలో జాప్యం చేసిందని ఆరోపించారు. "ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిజానికి తలవంచి, ఈ కేసును సీబీఐకి అప్పగించేందుకు అంగీకరించింది. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సీబీఐకి లేఖ పంపాలి" అని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ తీరును విమర్శిస్తూ, గతంలో ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) టోల్ టెండర్ల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం సిట్‌ను ప్రకటించిందని, కానీ నేటికీ అది కార్యరూపం దాల్చలేదని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కూడా ఒక డైలీ సీరియల్‌లా కొనసాగుతోందని ఆయన విమర్శించారు. కాళేశ్వరం విషయంలో ఇంత జరిగాక, బీఆర్ఎస్ నైతిక బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు.



# రికార్డు స్థాయికి బంగారం ధర

మొదటిపేజీ తరువాయి

కిలోకు రూ.1,26,000కు చేరువై వినియోగదారులకు, ముఖ్యంగా ఆభరణాల ప్రియులకు భారీ షాక్ ఇచ్చింది. ఈ స్థాయిలో ధరలు పెరగడం మార్కెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అంతర్జాతీయంగా నెలకొన్న ప్రతికూల పరిస్థితులే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ అనిశ్చితి, ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారం, వెండి వంటి సురక్షితమైన పెట్టుబడి సాధనాల వైపు మొగ్గుచూపుతున్నారు. గ్లోబల్ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 2,500 డాలర్ల పైకి చేరడం, డాలర్ విలువలో వస్తున్న మార్పులు దేశీయ ధరలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతున్నాయి. వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు బంగారాన్ని పెద్ద ఎత్తున నిల్వ చేసుకుంటుండటం కూడా డిమాండ్‌ను పెంచి, ధరలు పెరగడానికి దోహదపడింది. వెండి ధరలు పెరగడానికి పారిశ్రామిక డిమాండ్ ఒక ముఖ్య కారణం. ముఖ్యంగా సౌర శక్తి, ఎలక్ట్రానిక్స్ రంగాలలో వెండి వాడకం విపరీతంగా పెరగడంతో దాని ధర ఆకాశాన్నంటింది. అంతర్జాతీయంగా ఔన్సు వెండి ధర 30 డాలర్లకు చేరువ కావడం గమనార్హం. దేశీయంగా పండగ సీజన్ సమీపిస్తుండటంతో పెరిగే డిమాండ్ కూడా ఈ ధరల పెరుగుదలకు మరింత ఆజ్యం పోస్తోంది. రాబోయే నెలల్లో బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ పరిణామం పెట్టుబడిదారులకు లాభదాయకంగా ఉన్నప్పటికీ, పండగలు మరియు శుభకార్యాల కోసం ఆభరణాలు కొనుగోలు చేయాలనుకునే సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మాత్రం పెను భారం మోపనుంది.

# కాంగ్రెస్‌కు అల్లోల షాక్!

- గులాబీ పార్టీని వదిలినందుకు బాధగా ఉందన్న ఇంద్రకరణ్ రెడ్డి
- బీఆర్ఎస్‌ను వీడటంపై మాజీ మంత్రి అల్లోల ఆవేదన
- ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా లేనని వ్యాఖ్య
- ప్రజలకు కాంగ్రెస్ పనుల గురించి చెప్పలేకపోతున్నానన్న అల్లోల



హైదరాబాద్, ప్రజాస్వరం

బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరిన ఏడాది తర్వాత మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను గులాబీ పార్టీని వదిలిపెట్టినందుకు చాలా బాధగా ఉందని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేయలేకపోతున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. "బీఆర్ఎస్ పార్టీని వీడినందుకు నాకు బాధగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ నేను క్రియాశీలకంగా లేను. ప్రభుత్వ పనుల గురించి ప్రజలకు చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. కోనేరు కోనప్పను కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లగొట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని వెల్లడించారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఆయన, 2024 మే నెలలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పట్లో దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

# వరద సహాయక చర్యల్లో వేగం పెంచండి


మొదటిపేజీ తరువాయి



చెరువులు, కుంటలకు గండి పడినట్టు అధికారులు చెప్పగా స్పందిస్తూ, చిన్న నీటి పారుదల విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఆర్ఆర్ఆర్, ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజన, ఇతర కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకొని చిన్న నీటి వనరులకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు. గతంలో నీటి వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు, డిస్ట్రిబ్యూటరీల వారీగా సంఘాలు ఉండేవి. ఆ సంఘాలకు సంబంధించిన నిబంధనలు పరిశీలించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్లు నూతన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని, దానిపై మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. 82 మండలాల్లో 2.36 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయ శాఖ అధికారులు రూపొందించిన ప్రాథమిక అంచనాలపై స్పందిస్తూ రెండు రోజుల్లో పూర్తి వివరాలతో సమగ్ర నివేదిక సమర్పిస్తే కేంద్రం దృష్టికి తీసుకెళతామని చెప్పారు. నీట మునిగిన సబ్ స్టేషన్ల స్థానంలో అధునాతన సామగ్రి, సామర్థ్యంతో కూడిన సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. పురపాలక, పంచాయతీరాజ్, జీహెచ్ఎంసీ పరిధిలో వీధి దీపాల ఏర్పాటు, నిర్వహణపై సమీక్ష నిర్వహించి పరిష్కారంతో రావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకి సూచించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, తాగునీటి సరఫరా, పశు సంవర్ధక శాఖలు కూడా రెండు రోజుల్లో సమగ్ర నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. సహాయక పనులు వేగవంతం చేయాలని, పరిహారాలు వెంటనే విడుదల చేయాలన్నారు. అన్ని శాఖలు ఎస్డీఆర్ఎఫ్ నిధులను సక్రమంగా వినియోగించడంతో పాటు సకాలంలో వినియోగితా పత్రాలు (యూసీ) సమర్పించాలని సీఎం స్పష్టం చేశారు. విపత్తు సమయాల్లో స్పందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ఏర్పాటు చేసిన ఎస్డీఆర్ఎఫ్ దళాలు వరదల సమయంలో మెరుగైన సేవలు అందించాయని అభినందనలు తెలిపారు. భారీ వర్షాల సమయంలో 42 ఆపరేషన్లలో పాల్గొని 217 మందిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించడంపై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సిబ్బందికి మరింత మెరుగైన శిక్షణ, నైపుణ్యాలు అందేలా చూడాలని రాష్ట్ర అగ్నిమాపక, విపత్తు స్పందన, పౌర సహాయక విభాగం డైరెక్టర్ జనరల్‌కి సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, ముమ్మందు అకాల వర్షాలు, వరదలు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉన్నందున జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు అప్రమత్తంగా ఉండడంతో పాటు విపత్తుల సమయంలో తక్షణమే క్షేత్ర స్థాయికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాల్లో పనులకు కంటింజెన్సీ కింద కలెక్టర్లకు రూ.10 కోట్లు, సాధారణ నష్టం వాటిల్లిన జిల్లా కలెక్టర్లకు రూ. 5 కోట్ల చొప్పున నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మోదీ-పుతిన్ దోస్తీ

మొదటిపేజీ తరువాయి



ఉదయం "పుతిన్ కారులో మోదీ ప్రయాణం" అనే అంశం నంబర్ వన్ ట్రెండింగ్‌గా నిలిచింది. అదేవిధంగా, దేశంలోని ప్రముఖ సెర్చ్ ఇంజిన్ 'బైడు'లో "మోదీపుతిన్ ఆలింగనం చేసుకుని, చేతిలో చేయి వేసి మాట్లాడుకున్నారు" అనే అంశం కోసం నెటిజన్లు ఎక్కువగా వెతికారు. ఎస్సీఓ సదస్సు ప్రాంగణం నుంచి ద్వైపాక్షిక సమావేశ వేదిక వద్దకు వెళ్లేందుకు ప్రధాని మోదీ కోసం పుతిన్ దాదాపు 10 నిమిషాల పాటు వేచి చూశారని, ఆ తర్వాత ఇద్దరూ ఒకే కారులో కలిసి ప్రయాణించారని వార్తలు వెలువడటంతో ఈ ట్రెండ్ ఒక్కసారిగా ఊపందుకుంది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య ఉన్న "ప్రత్యేక స్నేహానికి" నిదర్శనమని చైనా సోషల్ మీడియా యూజర్లు అభిప్రాయపడుతున్నారు. ఎక్స్ (గతంలో ట్విట్టర్) తరహాలో పనిచేసే వీబో, చైనాలో అత్యంత ప్రజాదరణ పొందిన సెర్చ్ ఇంజిన్ బైడులలో మోదీపుతిన్‌ల బంధంపై ప్రజలు విపరీతమైన ఆసక్తి చూపారు. ఇదిలా ఉండగా, టియాంజిన్‌లో జరిగిన 25వ ఎస్సీఓ దేశాధినేతల మండలి సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ, తన రెండు రోజుల పర్యటనను ముగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో పాటు పలువురు ప్రపంచ నేతలతో చర్చలు జరిపారు. సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు, చైనా ప్రభుత్వానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సదస్సులో ప్రసంగించిన మోదీ, భద్రత, అనుసంధానం, అవకాశాలు అనే మూడు స్తంభాలపై భారతదేశ వైఖరిని స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై సమష్టి పోరాటం, స్టార్టప్‌లు, యువత, సాంస్కృతిక మార్పిడికి మరిన్ని అవకాశాలు కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. సదస్సు ముగింపులో "టియాంజిన్ డిక్లరేషన్"ను ఆమోదించారు. ఎస్సీఓ తదుపరి అధ్యక్ష బాధ్యతలను కిర్గిజ్‌స్థాన్ స్వీకరించింది.

# భారత్ ఉత్పత్తులపై అమెరికా భారీ సుంకాలు

- టారిఫ్‌ను 9 నుంచి ఏకంగా 59 శాతానికి పెంపు
- పరిశ్రమపై ప్రభావం ఉండదంటున్న వ్యాపారులు
- అమెరికాకు జరిగే ఎగుమతులు మొత్తం ఎగుమతుల్లో 8-9 శాతమేనని వెల్లడి
- వియత్నాం, తైవాన్లతో పోలిస్తే భారత ఉత్పత్తుల పోటీతత్వంపై ప్రభావం
- పరిశ్రమను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, ప్రజాస్వరం

భారత ఇత్తడి పరిశ్రమకు అమెరికా ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. మన దేశం నుంచి దిగుమతి చేసుకునే ఇత్తడి ఉత్పత్తులపై సుంకాలను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గతంలో సుమారు 9 శాతంగా ఉన్న ఈ టారిఫ్‌ను ఏకంగా 59 శాతానికి పెంచింది. ఈ నిర్ణయం భారత ఎగుమతిదారుల పోటీతత్వాన్ని దెబ్బతీసే అవకాశం ఉన్నప్పటికీ, దేశీయ ఇత్తడి పరిశ్రమపై దీని ప్రభావం పరిమితంగానే ఉంటుందని వ్యాపారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై వ్యాపారి ప్రకాశ్ కతర్మల్ మాట్లాడుతూ, "అమెరికా సుంకాల పెంపు వల్ల అంతర్జాతీయ మార్కెట్లో మన ఉత్పత్తుల ధరలు పెరుగుతాయి. మనతో పోటీపడే వియత్నాం, తైవాన్ వంటి దేశాలపై కేవలం 18 నుంచి 25 శాతం సుంకం మాత్రమే ఉంది. దీంతో వారితో పోటీపడటం మనకు కష్టంగా మారుతుంది" అని వివరించారు. ఉత్పత్తి వ్యయం మన దగ్గర తక్కువగా ఉన్నప్పటికీ, ఈ భారీ సుంకం వల్ల ఆ ప్రయోజనం లేకుండా పోయిందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, మరో ఇత్తడి వ్యాపారి లఖా భాయ్ కైస్వాలా భిన్నమైన వాదన వినిపించారు. "భారత్ నుంచి జరిగే మొత్తం ఇత్తడి ఎగుమతుల్లో అమెరికా వాటా కేవలం 8 నుంచి 9 శాతం మాత్రమే. మన ఫ్యాక్టరీలు కేవలం అమెరికా కోసమే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంటాయి. కాబట్టి ఈ సుంకాల పెంపు వల్ల పరిశ్రమ మనుగడకు వచ్చిన ప్రమాదమేమీ లేదు" అని ఆయన స్పష్టం చేశారు. దేశీయంగా ఉన్న బలమైన మార్కెట్ పరిశ్రమకు అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కైస్వాలా కోరారు. కోవిడ్ సమయంలో ప్రకటించినటువంటి సహాయక ప్యాకేజీలు, పరిశ్రమకు ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించడం వంటి చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఆ ఇద్దరి వల్లే కేసీఆర్‌కు మరక

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ శ్రేణులు, తెలంగాణ ప్రజలు ఆలోచించుకోవాలి. కేసీఆర్ ప్రజల కోసం ఆలోచిస్తే.. వీళ్లు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై సొంత వనరులు, ఆస్తుల కోసం ఆలోచించారు. కేసీఆర్ కాలిగోటికి సరిపోని వ్యక్తి కేసీఆర్ వైపు వేలెత్తి చూపి సీబీఐ విచారణ జరుపుతా అనేందుకు కారకులు ఎవరు? హరీశ్‌రావు, సంతోష్‌రావు నా మీద వ్యక్తిగతంగా అనేక కుట్రలు చేసినా ఇన్నాళ్లూ పేరు పెట్టి విమర్శించలేదు. కానీ ఇలాంటి వారిని మోస్తూ పోతే పార్టీ ఎలా ముందుకు పోతుంది? బీఆర్ఎస్ నాయకులకు కోపం వచ్చినా చేదు నిజాన్ని జీర్ణించుకోక తప్పదు..'అని కవిత అన్నారు.

నన్ను విమర్శిస్తే ఖబడ్దార్!

'హరీశ్, సంతోష్ వెనుక సీఎం రేవంత్ ఉంటూ వాళ్లను అన్ని విషయాల్లో కాపాడుతూ కేసీఆర్‌ను బదనాం చేస్తున్నారు. బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెడుతున్న అవినీతి అనకొండలను ఏమీ అనడం లేదు. అంతర్గతంగా వారి నడుమ ఉన్న అవగాహన బయటకు రావాలి. నన్ను.. బీజేపీ, కాంగ్రెస్, రేవంత్, బండి సంజయ్ నడిపిస్తున్నారని రేపటి నుంచి సోషల్ మీడియాలో విమర్శిస్తే ఖబడ్దార్. నేను ఎవరో చెప్తే ఆడే తోలుమ్మను కాను. నాది కేసీఆర్ రక్తం. స్వతంత్రంగా నేను అనుకున్న విషయాలను చెప్తా. రాజకీయంగా నాకు జరిగే కష్టం, నష్టాన్ని భరించేందుకు సిద్ధం. మా నాన్నకు లేఖ రాసిన నాటి నుంచి నాకు నరకం చూపిస్తూ సోషల్ మీడియాలో ఇష్టం ఉన్నట్లు రాయిస్తున్నారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ అంటే కడుపు రగులుతోంది. అభివృద్ధి విషయంలో కేసీఆర్ నిజాం బాటలోనే నడుస్తారు. కాళేశ్వరం ప్రాజెక్టును 200 ఏళ్ల పాటు గుర్తు పెట్టుకుంటారు. అలాంటి ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తుంటే గుండె తరుక్కుపోతోంది. మా నాన్న పరువు పోతే నాకు బాధ. కానీ మీకు మాత్రం డబ్బులు కావాలి. ఇలాంటి వ్యక్తులను దూరం పెట్టాలి. బీఆర్ఎస్ నాయకులు తిట్టుకున్నా, స్థానిక ఎన్నికల్లో నష్టం జరుగుతుందని అనుకున్నా సరే. మా నాన్న మీద సీబీఐ ఎంక్వైరీ పడిన తర్వాత పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత?

**ఇష్టారీతిన మాట్లాడితే తోలు తీస్తాం**

ఎన్నికల్లో ఒకసారి ఓడిపోతారు.. మరోసారి గెలుస్తారు. ఇలాంటి దుర్మార్గుల వల్లే ఓడిపోయే పరిస్థితి వచ్చింది. డబ్బులు, టీవీలు, సోషల్ మీడియా ఉన్నాయని ఇష్టారీతిన మాట్లాడితే తోలు తీస్తాం. కేసీఆర్‌పై పీసీ ఘోష్ కమిషన్లు, సీబీఐ విచారణలు వేస్తే తెలంగాణ బంద్‌కు పార్టీ పిలుపునివ్వాలి కదా? కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకే సీబీఐ విచారణకు ఆదేశించారు.

# మోదీకి దొంగతనాలు అలవాటే: ఖర్గే

- ప్రధాని మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఫైర్
- 'ఓట్ల చోరీ' ద్వారా బీహార్ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్న ఆరోపణ
- ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- త్వరలోనే డబుల్ ఇంజన్ ప్రభుత్వం కూలిపోతుందని జోస్యం
- 'వోటర్ అధికార్ యాత్ర' ముగింపు సభలో ప్రసంగం

హైదరాబాద్, ప్రజాస్వరం

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై సంచలన ఆరోపణలు చేశారు. రానున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ'కి పాల్పడి గెలవాలని మోదీ ప్రయత్నిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. బీహార్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లేకపోతే మోదీ, అమిత్ షా ఇద్దరూ కలిసి ప్రజలను అణచివేస్తారని హెచ్చరించారు. పాట్నాలో విపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సభలో ఖర్గే ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మోదీకి 'చోరీ' చేయడం ఒక అలవాటుగా మారింది. ఓట్లు దొంగిలించడం, డబ్బు దొంగిలించడం, బ్యాంకులను దోచుకున్న వారికి అండగా నిలవడం వంటివి ఆయనకు అలవాటే" అని ఆరోపించారు. బీహార్ ఎన్నికలను ఎలాగైనా గెలవడానికి మోదీ ఓట్లను దొంగిలించే ప్రయత్నం చేస్తారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. త్వరలోనే ఎన్డీఏ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారం కోల్పోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. త్వరలో ఏర్పడబోయే ప్రభుత్వం పేదలు, మహిళలు, దళితులు, వెనుకబడిన వర్గాలదే అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన ఈ యాత్రను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు జరిగినా, బీహార్ ప్రజలు వెనక్కి తగ్గలేదని ఖర్గే పేర్కొన్నారు.






# వికలాంగులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

- పెన్షన్ పెంపు కు 42 లక్షల మంది లబ్ధిదారులు ఎదురుచూపు....
- పెండింగ్ లో రాష్ట్రంలో 24.85 లక్షల మంది చేయూత పెన్షన్స్....
- ఎన్పీఆర్డి జిల్లా కార్యదర్శి కె యశోద...

**మెదక సెప్టెంబర్ 01 (ప్రజా స్వరం)**

అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చెస్తుందని ఎన్పీఆర్డి జిల్లా కార్యదర్శి కె యశోద అన్నారు. సోమవారం ఎన్పీఆర్డి మెదక్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం మెదక్ జిల్లా కేంద్రం కేవల్ కిషన్ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల పెన్షన్ 6 వేల పెంచుతామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 21 నెలలు అవుతున్న పెన్షన్ ఎందుకు పెంచడం లేదన్నారు. వికలాంగులకు ఇచ్చిన మాట తప్పిన ముఖ్యమంత్రి కి తగిన గుణపాఠం చెప్పుతామని అన్నారు. పెన్షన్ పెంపు కోసం 42 లక్షల మంది చేయూత లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారన్నారు. వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు పట్ల రాష్ట్ర ప్రభుత్వం కు చిత్తశుద్ధి లేదన్నారు. చేయూత పెన్షన్స్ కోసం రాష్ట్రంలో 24.85 లక్షల మంది చేయూత పెన్షన్స్ కోసం దరఖాస్తూ చేసుకున్నారని అన్నారు. వికలాంగుల చట్టాలను అమలు చేయడంలో జిల్లా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై దుర్గ, జిల్లా ఉపాధ్యక్షులు టి యాదగిరి, కె కవిత, కిష్టయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు స్క్రూట్ని పేరుతో అపోద్దు

**మెదక్ సెప్టెంబర్ 01 (ప్రజా స్వరం)**

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు స్క్రూట్ని పేరుతో నెలల తరబడి మెడికల్ బోర్డు లోనే ఉండటం వలన ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు స్క్రూట్ని పేరుతో అవుతున్నారని అలా జరగకుండా వెంటనే సంబంధిత శాఖ లకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ నగేష్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి పోచయ్య, రాష్ట్ర కార్యదర్శి రాజు, జిల్లా బాధ్యులు శివప్రసాద్, నరేష్, అరునుకుమార్, మండల బాధ్యులు దిలీప్, జబ్బార్, సత్యనారాయణ, సతీష్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మెదక్ సెప్టెంబర్ 01 (ప్రజా స్వరం)**

మంజీరా పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి వైపు వెళ్లొద్దని మెదక్ ఆర్డీవో రమాదేవి సూచించారు. సోమవారం పాపన్నపేట మండలం నాగసాన్ పల్లి గ్రామం వన దుర్గాభవాని అమ్మవారి ఆలయం సమీపాని వన దుర్గా ప్రాజెక్టు నీటి ప్రవాహాన్ని ఆర్డీవో రమాదేవి పరిశీలించారు. మంజీరా పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి వైపు వెళ్లొద్దని అన్నారు. నీటి ప్రవాహం వైపు ఎవరూ వెళ్లకుండా భారీ కేట్లు ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.

# ఆంధ్రా పాలకుల వైఫల్యం.. జంఝావతికి శాపం!

- జంఝావతి ఒడిశాలోని ముంపు గ్రామాలలో పర్యటించిన సాధన సమితి ప్రతినిధులు
- 50 ఏళ్ళుగా ఎన్నికల హామీకే వాడుకున్నారు
- ఏ మాత్రం ప్రయత్నం చేసిన ఈపాటికే జంఝావతి పూర్తయ్యాది
- కూటమి ప్రభుత్వమైనా జంఝావతి పూర్తి చేయాలి
- వృధాగా పోతున్న నీటిని రైతులకు ఇవ్వాలి
- జంఝావతి సాధన సమితి కార్యాచరణ కన్వీనర్ మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు



**పార్వతీపురం సెప్టెంబర్ 1,(ప్రజా స్వరం) :**

ఆంధ్ర పాలకుల వైఫల్యం జంఝావతికి శాపమని జంఝావతి సాధన సమితి కార్యాచరణ కన్వీనర్, ఉత్తర ఆంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు అన్నారు. గురువారం ఆ సమితి కో కన్వీనర్ వంగల దాలినాయుడు తో కలిసి ఒడిస్సా లో ఉన్న జంఝావతి ముంపు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్టు నిర్మాణం జరిగితే ఒడిస్సా లోని 10 గ్రామాలు ముంపునకు గురవుతాయని, ఆ పది గ్రామాల ఒడిస్సా సమస్య సాకుగా చెబుతూ పాలకులు ఇన్నాళ్లు పబ్బం గడుపుకున్నారన్నారు. జంఝావతి ఒడిశా ముంపు గ్రామాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకుందామన్న ఉద్దేశంతో జంఝావతి ఒరిస్సా ముంపు గ్రామాలైన నగుళ్ళవలస, జయకోట, తాడివలస, దిగువ బొతడా పల్లి, హటిగడ, ఎగువ బొతడాపల్లి, సనబంకిడి, బారాబంకిడి, అంబవలస, చెక్కవలస తదితర గ్రామాలలో పర్యటించామన్నారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజలతో మాట్లాడితే పూర్వం ఎప్పుడో ఆంధ్ర వాళ్లు కొలతలకు వచ్చారన్నారు. అప్పట్లో జంఝావతి నీరు గ్రామాలను ముంపు చేస్తుందని, గ్రామాలు ఖాళీ చేయాల్సి వస్తుందని తమకు చెప్పారన్నారు. తాము కూడా ఇల్లుకు ఇల్లు, భూమికి భూమి ఇలా కోల్పోయిన అన్నింటికీ పరిహారం ఇస్తే ఖాళీ చేసేందుకు అప్పట్లో సిద్ధమయ్యామన్నారు. అప్పట్లో జంఝావతి నదిపై రెండు చోట్ల వంతెనల నిర్మాణం కూడా చేపట్టాలని కోరినట్లు తెలిపారు. అయితే అప్పటినుంచి ఆంధ్ర పాలకులు గానీ అధికారులు గానీ అలికిడి లేదన్నారు. ఈ విషయమై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న తాము సిద్ధమేనని ప్రజలు అంగీకరించారన్నారు. గత 50 ఏళ్లుగా ఆంధ్ర పాలకులు జంఝావతి ప్రాజెక్టును ఎన్నికల హామీగానే వాడుకున్నారు తప్ప, ఏమాత్రం ప్రయత్నించిన జంఝావతి ప్రాజెక్టు ఈ పాటికే పూర్తిస్థాయిలో పూర్తయ్యదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు జంఝావతి నీరు పూర్తిగా రైతులకు అందితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందేదన్నారు. వలసలు ఉండేవి కాదన్నారు. చిన్న ప్రయత్నం చేయకపోవడం వల్ల జంఝావతి గత 50 ఏళ్లుగా కలగానే మిగిలిందన్న ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల పాలకుల పనితీరును ఈ ప్రాంత పాలకులు పాటించాలన్నారు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చుక్కనీరు వృధాగా కాకుండా ఉండేందుకు కృష్ణా జలాలు, పోలవరం ప్రాజెక్టు తదితర వాటిపై అక్కడ పాలకులు పెట్టే శ్రద్ధలో ఇక్కడ పాలకులు 10 శాతం పెట్టిన జంఝావతి పూర్తయ్యదన్నారు. ఈ సందర్భంగా ఒడిస్సా లోని జంఝు వతి నదిని, ఉప గెడ్డలను పరిశీలించారు. ఎంత నీరు వృధాగా పోతోందోనని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వమైన జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఎందుకంటే ఒడిస్సా, ఆంధ్ర, కేంద్రంలో కూటమికి అనుకూల ప్రభుత్వాలు ఉండటం వలన జంఝావతి సమస్య పెద్ద లెక్క కాదన్నారు. జంఝువతి సమస్యను పరిష్కరించి రైతులకు మేలు చేయాలన్నారు. అప్పట్లో జంఝావతి నదిపై వంతెన అడిగిన ఒడిస్సా ప్రభుత్వం, ఆంధ్ర స్పందించకపోవడంతో వారే నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇది ఆంధ్రాకు సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు ప్రయత్నం చేయాలన్నారు. జంఝావతి ప్రాజెక్టు పూర్తిస్థాయి సాధన కోసం తమ సమితి నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.





# ఘోష్ కమిషన్ పక్కా పొలిటికల్ కమిషన్: వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ అధ్యక్షులు మెతుకు ఆనంద్

**వికారాబాద్, సెప్టెంబర్ 1(ప్రజా స్వరం):**

కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ పార్టీ నాయకులతో కలిసి సోమ వారం వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ అధ్యక్షులు మెతుకు ఆనంద్ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్. మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన కుట్ర చేస్తున్నదని ఆరోయించారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించాలని చూస్తున్నారన్నారు. ప్రజా సమస్యల పైన కాకుండా కేవలం కాళేశ్వరం పైన చర్చలు జరపడం మరియు సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం వంటివి చేసి పూర్తిగా ప్రాజెక్టును మూసి వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీ కలిసి కాళేశ్వరంపైన చేస్తున్న ఈ కుట్రలను ప్రజలు సహించరు. ప్రజలు త్వరలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.



# యూరియా కోసం రైతుల ఆందోళన

**తూప్రాన్, సెప్టెంబర్ 01, ప్రజాస్వరం,**

యూరియా కోసం రైతులు రైతు వేదిక వద్ద ఆందోళన చేపట్టిన సంఘటన సోమవారం తూప్రాన్ లో చోటుచేసుకుంది. యూరియా టోకెన్లు అందిస్తామని అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వడంతో తెల్లవారుజాము నుంచి రైతులు వేచి ఉన్నారు. మధ్యాహ్నం వరకు యూరియా రాకపోవడంతో అధికారులు టోకెన్లు జారీ చేయలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు రైతు వేదిక వద్ద ఆందోళనకు దిగారు. తెల్లవారుజాము నుంచి వేచి ఉంటే తీరా యూరియా రాలేదని చెప్పడం ఎంతవరకు సమంజసమని రైతులు అసహనం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ శివానందం రైతువేదిక వద్దకు చేరుకొని రైతులకు నచ్చ చెప్పారు. రెండు రోజుల్లో రైతులకు సరిపడ ఎరువులు అందజేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.





# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, సెప్టెంబర్ 1(ప్రజా స్వరం):**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుధీర్ ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం

- మంత్రి సీతక్కకు ధన్యవాదములు తెలిపిన
- శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి తుంకి రమేష్



**శామీర్ పేట సెప్టెంబర్ 1(ప్రజాస్వరం)**

బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం అసెంబ్లీలో ప్రవేశపెట్టి బిల్లు పాస్ అయ్యేలా చేసిన కాంగ్రెస్ పార్టీకి మంత్రి సీతక్కకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ చట్టసభలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రవేశపెట్టిన 2025 బీసీ రిజర్వేషన్ బిల్లును నిన్న శాసనసభలో ప్రవేశపెట్టిన మంత్రి సీతక్క, బిల్లు పాస్ కావడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, మంత్రి మండలి సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఎప్పుడు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని దానికి నిదర్శనమే ఈ యొక్క బీసీ బిల్లు అని బీసీలు రాజకీయంగా ఎదుగుదలకు ఈ బిల్లు ఎంతగానో ఉపయోగపడుతుందని కేంద్ర ప్రభుత్వం బీసీలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ఈ బిల్లును తొందరగా పాస్ అయ్యే విధంగా చూడాలని ఈ సందర్భంగా తుంకి రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్రపతిని కోరారు. బడుగు బలహీన వర్గాలు, బీసీలు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని ఈ బీసీ రిజర్వేషన్ బిల్లు చరిత్రలో నిలిచిపోతుంది అని ఈ సందర్భంగా ఆయన అన్నారు



# ఘనంగా శివాలయం గణేష్ మండపం వద్ద అన్నదానం

**శామీర్ పేట / సెప్టెంబర్ 01 (ప్రజాస్వరం ):**

మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని ఉద్దమర్రి గ్రామంలో శివాలయం ప్రాంగణంలో వరసిద్ధి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి శివాలయం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమవారం వరసిద్ధి వినాయక స్వామి వద్ద గ్రామానికి చెందిన పశుపర్తి శ్రావణ్ కుమార్ దంపతులు మరియు రాకేష్ దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలతో తులతూగాలని లంబోదరుడిని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భజన బృందం భక్తులు, గ్రామ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మాసాయిపేట ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**మాసాయిపేట సెప్టెంబర్ 01 (ప్రజాస్వరం)**

మాసాయిపేట మండల కేంద్రంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. సోమవారం గ్రామంలోని కాలనీలలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ తీరును, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను సైతం పరిశీలన చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఊదండపురం నర్సింలు, గ్రామ అధ్యక్షుడు గుండారపు శ్రీను పాల్గొన్నారు.



# బీసీలను మోసగించేందుకు కాంగ్రెస్, బీజేపీ కుట్రలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచరం కనకయ్య

**జగదేవపూర్ : సెప్టెంబర్1,(ప్రజాస్వరం)**



జగదేవపూర్ : బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంలో కాంగ్రెస్, బీజేపీ కుట్రలకు పాల్పడుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచరం కనకయ్య విమర్శించారు. ఓవైపు బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపిన రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు ఆర్డినెన్సు గవర్నర్కు పంపడం ద్వారా బీసీలను మోసగిస్తోందన్నారు. గురువారం మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధాచారం కనకయ్య మాట్లాడుతూ.. ఒకే అంశంపై బీసీ బిల్లు పెండింగులో ఉండగా, ఆర్డినెన్సు ఆమోదం సాధ్యం కాదనే విషయం అందరికీ తెలుసన్నారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, రిజర్వేషన్ల పెంపును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చితేనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశాన్ని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలన్నదే బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి గతంలోనే కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం కేంద్రానికి పంపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యూరియా కోసం అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదు అని నిత్యం ఎరువుల దుకాణాల వద్ద పడికాపులు కాస్తున్నారని అన్నారు, యూరియా వస్తుందని తెలుసుకున్న రైతులు ఉదయం నుంచే బారులు తీరుతున్నారని ఒక బస్తా కోసం గంటల తరబడి వేచి ఉండవలసిన దుస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకొంది అని ఆయన పేర్కొన్నారు.లిక్కర్ మీద ఉన్న శ్రద్ధ పాఠశాలలపై లేదని మండిపడ్డారు ,గ్రామాలలో మద్యం ఏరులై పారించడమేనా ప్రజా పాలన అంటూ ప్రశ్నించారు, ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకున్న పాపాన పోలేదని పాఠశాలలో అనేక సమస్యలు రాజ్యం వెళుతున్నాయనీ అన్నారు. గ్రత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతే రాజు అనే విధంగా మాజీ సీఎం కేసీఆర్ రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ అని కొనియాడారు. అదే కాంగ్రెస్ హయాంలో రైతులు రోడ్లెక్కిన పరిస్థితి నెలకొంది అని చెప్పారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని తెలిపారు ,ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు రాజు గౌడ్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీను, మండల యూత్ విభాగం అధ్యక్షులు కబడ్డీ బాలకృష్ణ, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.



# పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ & కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి

**పార్వతిపురం, ( ప్రజా స్వరం ):**


కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలం, బాలేసు, గాంద్ర గ్రామాల్లో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ & కురుపాం శాసన సభ్యురాలు జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటవ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సమస్యలు తెలియజేస్తూ గ్రామస్తులు వినతిపత్రాన్ని ఎమ్మెల్యే ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు, కొత్తవలస మాజీ సర్పంచ్ కద్రక కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి బి కృష్ణారావు, మాజీ సర్పంచ్ ధర్మారావు, నాయకులు రంజిత్ కుమార్, దాసు, పురుషోత్తం, బలరాం, సీతారాం, వెంకటరావు, చంద్రశేఖర్, సోమరావు, రమేష్, శరత్, అనీష్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు.. పంట నష్టపోయిన వారికి భరోసా

**మెదక్ సెప్టెంబర్ 01 (ప్రజా స్వరం)**



భారీ వర్షాల కారణంగా హవేలీ ఘనపూర్ మండలం గాజిరెడ్డిపల్లి, బూర్గుపల్లి, కప్రాయి పల్లి, ధూప్ సింగ్ తండాలలో జరిగినటువంటి పంట నష్టం, ఆస్తి నష్టం, ఇండ్లు, బ్రిడ్జిలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్ పరిశీలించారు. రాజ్ పేట్ గ్రామానికి చెందిన సత్యనారాయణ, యాదగౌడ్ వరుదలో మృతి చెందిన వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారికి అండగా ఉంటామని పరిస్థితి ఎంపీ కి వివరించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి, జనగాం ప్రబారి నందా రెడ్డి, జిల్లా కార్యదర్శి బాలరాజు, కల్కి నాగరాజు, హవేలీ ఘనపూర్ మండల్ బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# ఏనుగులు వల్ల నష్టపోయిన రైతులు అన్ని విధాలుగా ఆదుకోవలి

**పార్వతీపురం, ( ప్రజాస్వరం )**



కొమరాడ మండలం కోటిపాం పంచాయతీ కోటిపాం కాలనీ వద్ద గుమడ మరియు కోటిపాము గ్రామానికి చెందిన రైతుల యొక్క మొక్కజొన్న మరియు పత్తి పంట మరియు వరి ఏనుగులు వల్ల పూర్తిగా నష్టం జరిగిన పంటలను అధికారులు గుర్తించి వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని అలాగే కుంకి ఏనుగులను రప్పించి ఇక్కడ ఉన్న ఏనుగులను అడివికి లేదా జూకి తరలించాలని ఈరోజు అనగా శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి మాట్లాడుతూ గుమడ మరియు కోటిపాం గ్రామానికి చెందినసి ప్పాడ గౌరు నాయుడు పి తిరుపతి రావు మరియు పి పకీరు యొక్క పంట పొలాల్లో వరి పత్తి మొక్కజొన్న పంటలను ఏనుగుల వల్ల పూర్తిగా నష్టం జరగడంతో పూర్తిగా కుటుంబం అప్పులు చేసి డబ్బులకు అప్పులు తీర్చుకోలేక చిన్న భిన్నమయ్యే పరిస్థితి ఉంది ఏనుగులు వల్ల మొక్కజొన్న పత్తి వరి పంటలను ఏనుగులు పూర్తిగా నష్టం చేసే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో కోటిఫాం గ్రామానికి చెందిన తిరుపతిరావు పకీరి యొక్క మొక్కజొన్న పత్తి వరి అలాగే గుమడ గ్రామానికి చెందిన గౌరు నాయుడు పార్వతీపురం రైతు పొలాన్ని కౌవులు కు తీసుకొని ఆరు ఎకరాల 50 సెంట్లు భూమిలో మొక్కజొన్న మూడు ఎకరాల భూమిలో పత్తి పండిస్తున్న నేపథ్యంలో గడిచిన ఆరు రోజులుగా ఏనుగులు పూర్తిగా వరి పత్తి మొక్కజొన్న పంటను ధ్వంసం చేయడం జరిగిందని ఇలాంటి సందర్భంలో మొక్కజొన్న పంట బాగా పండి మరొక్క 30 రోజుల్లో చేతికి పంట వస్తున్న నేపథ్యంలో ఇలా ఏనుగులు పూర్తిగా ధ్వంసం చేయడంతో ఆ రైతులు లబోదిబోమనే పరిస్థితి ఉందని అలాగే పత్తి కూడా పూర్తిగా ఏనుగులు రాత్రివేళ కుమ్మేయడంతో ఇక సావే చరణం అంటూ పొలాల వద్ద ఏడ్చుకొని జీవించే పరిస్థితి ఉంది ఈ విధంగా రైతులు ఇబ్బంది పడుతుంటే ఈరోజు అనగా శుక్రవారం అడవి శాఖ రేంజర్ మణికంఠేశ్వరరావు వచ్చి గుమడ గ్రామానికి చెందిన గౌరు నాయుడు యొక్క మొక్కజొన్న పత్తి పంట మొత్తం పరిశీలించడం జరిగింది తప్ప రెవెన్యూ శాఖ అధికారులు కానీ వ్యవసాయ శాఖ అధికారులు ఎవరు కూడా ఏనుగు వల్ల నష్టపోయిన పంటను పరిశీలించి ధైర్యం చెప్పే పరిస్థితి లేకపోవడం ఆ రైతులు చాలా కంగారుగా ఉండే పరిస్థితి ఉందని కాబట్టి ఇప్పటికైనా కోటిపాము గుమడ గ్రామాల రైతుల యొక్క మొక్కజొన్ వరి పత్తి పంటలను ఇప్పటికైనా రెవెన్యూ వ్యవసాయ శాఖ వ్యవసాయ శాఖ ఈ పంటలను పరిశీలించి రైతులకు అన్ని విధాలుగా నష్టపరిహారం చెల్లించని ఆదుకోవాలని అలాగే నేటికీ 9 సంవత్సరాలైనా ఏనుగులు వెనకాల అడవి శాఖ అధికారులు తిరగడము అలాగే తపాలు కాల్చడమే తప్ప ఏనుగులు ఇక్కడినుండి కదిలించే పరిస్థితి లేదని గత ప్రభుత్వం ఏనుగుల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించినప్పటికీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కర్ణాటక నుండి కుంకి ఏనుగులు తెప్పించి ఇక్కడ ఉన్న ఏనుగుల వల్ల అన్ని విధాల ప్రజలకు భరోసా కల్పిస్తామని చెప్పి నాలుగు నెలల అయినప్పటికీ కుంకి ఏనుగులు కర్ణాటక నుండి తెచ్చి చిత్తూరు జిల్లాలో ఉంచరనే సమాచారం తప్ప మరి మన పార్వతీపురం మన్యం జిల్లాకి కుంకి ఏనుగులు ఎప్పుడు తెస్తా రో తెలియని పరిస్థితి ఉందని కాబట్టి వెంటనే డిప్యూటీ సీఎం చెప్పిన మేరకు కుంకి ఏనుగులు మన జిల్లాకి తెప్పించి ఇక్కడున్న ఏనుగులను అడవికి లేదా జూకి లేదా సురక్ష ప్రాంతానికి తరలించి రైతులు రైతులు పండించిన పంటలకు భరోసా కల్పించాలని అలాగే ఇప్పటికే నష్టపోయిన రైతుల యొక్క పొలాలను పరిశీలించి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని లేనియెడల భవిష్యత్తులో ఏనుగుల వల్ల నష్టపోయిన రైతులను కలిసి రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా అడవి శాఖ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాము ఈ కార్యక్రమంలో రైతులు తిరుపతిరావు పకీరు ధర్మ సంజీవి పాల్గొన్నారు కోటిపాం కాలనీ వద్ద రైతులతో కలిసి నిరసన తెలియజేస్తున్న ఫోటో నాయకులు రైతులు మాట్లాడుతున్న వీడియో





ఫోటో మరియు ఏనుగులు నష్టం చేసిన మొక్కజొన్నను పరిశీలిస్తున్న రేంజర్ యొక్క ఫోటో ఏనుగులు గ్రామాలకు పంట పొలాలకు వెళ్లకుండా కాపలా కాస్తున్న సిబ్బంది యొక్క వాహనం యొక్క ఫోటో వీడియో చూడగలరు



## సోమవారం నుంచి రేషన్ షాపుల బంద్

- **ప్రభుత్వానికి రేషన్ డీలర్ల అల్టిమేటం**

హైదరాబాద్ ప్రజాస్వరం

రేషన్ డీలర్లు పోరు బాట పట్టారు. కమీషన్ బకాయిల కోసం కాంగ్రెస్ సర్కారుకు ఎంత మొర పెట్టుకున్నా ప్రయోజనం లేకపోవడంతో రోడ్డెక్కుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాలు బంద్ చేస్తామని ప్రభుత్వానికి అల్టిమేటం జారీచేశారు. వచ్చే నెల నుంచి బియ్యం పంపిణీ చేయబోమని తేల్చి చెప్పారు. బియ్యం పంపిణీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రేషన్ డీలర్లు పౌరసరఫరాల భవన్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణాల బంద్ ప్రకటన చేశారు. దీంతోపాటు ఆందోళనకు సంబంధించి కార్యాచరణను వెల్లడించారు. సర్కారు మొండి కేస్తే వచ్చే సెప్టెంబర్ 4వ తేదీన అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని జిల్లాల్లో కలెక్టర్ల కు, సివిల్‌సప్లయ్ అధికారులకు ఇప్పటికే వినతిపత్రాలు ఇచ్చారు.




## యూరియా కొరతపై బిఆర్ఎస్ ఆందోళన

- **వ్యవసాయ కమిషనరేట్ ముట్టడిలో పాల్గొన్న సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి.**

వనపర్తి , ప్రజాస్వరం

రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పడిన యూరియా కొరతను నిరసిస్తూ మాజీ వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వ్యవసాయ కమిషనర్ కార్యాలయాన్ని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలసి ముట్టడించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 10ఏండ్ల కాలములో కె.సి.ఆర్ గారి ప్రభుత్వం క్రమం తప్పకుండా రైతులకు సకాలములో యూరియా అందించి రైతులను ఆదుకున్నారని అన్నారు. వ్యవసాయ సీజన్ వచ్చే నాటికి కేంద్రప్రభుత్వాన్ని అప్రమత్తం చేసి యూరియాను దిగుమతి చేసుకొని నిల్వ ఉంచారని అదేవిధంగా ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడి వారి దగ్గర ఎక్కువ ఉన్న యూరియాను దిగుమతి చేసుకొని రైతులకు అండగా నిలిచారని కొనియాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరదలు వచ్చినా,రైతులు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి తమ నిరసన వ్యక్తం చేసిన పట్టించుకోకుండా బీహార్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్న విషయం సిగ్గుచేటని ఘాటుగా విమర్శించారు. రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వ్యవసాయ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడి స్తే అక్రమ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఒక్కరోజు కూడా యూరియా కొరతపై సమీక్ష నిర్వహించిన పాపాన పోలేదని ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేస్తూ కమిషనర్ కి వినతి పత్రం అందించారు.



## ఆర్టీసీ కీలక నిర్ణయం డ్రైవర్లు ఫోన్లు వాడకంపై నిషేధం

హైదరాబాద్, ప్రజాస్వరం

తెలంగాణ ప్రయాణికుల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. బస్సు నడిపే సమయంలో డ్రైవర్లు సెల్ ఫోన్లు వినియోగించడాన్ని నిషేధించాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం నుంచి పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేయనుంది. ఎంపిక చేసిన 11 డిపోల పరిధిలో ఈ విధానం ప్రయోగాత్మకంగా అమలవుతుంది. గ్రేటర్ జోన్‌లోని ఫరూక్‌నగర్, కూకట్‌పల్లి డిపోలు ఈ జాబితాలో ఉన్నాయి.

# మహిళల రక్షణే షీటీమ్ ముఖ్య ఉద్దేశం

- **పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

సిద్దిపేట, ప్రజాస్వరం



మహిళల రక్షణే షీటీమ్ ముఖ్య ఉద్దేశమని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. మహిళల రక్షణకు పెద్దపీట ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తాం.మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి స్కూల్ లలో కాలేజీలలో మరియు గ్రామాలకు వెళ్లి మహిళలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న సిద్దిపేట జిల్లా షీటీమ్ బృందాలు: బాలికలు, మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే. ర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి.సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది 8/2025) ఆగష్టు నెలలో వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు. సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా. జిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా? ఈవిటీజర్స్ 40 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి, 40 ఈ పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది. హాట్స్పాట్ 55, షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 310 సార్లు సందర్శించడం జరిగింది. షీ టీమ్స్ 61,వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది. సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్ల వారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో ప్రైవేట్ స్కూల్, ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు. ఫోక్సో, లైంగిక వేధింపులకు గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న సిద్ధిపేట భరోసా సెంటర్. మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లైంగిక దాడులకు గురి అయిన బాధ్యతలకు భరోసా కల్పించడంతోపాటు వారికి భరోసా కేంద్రము స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహాయ సహకారాలను అందిస్తుంది. భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు. స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు జులై నెలలో 19 ఫిర్యాదులు వచ్చాయి వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి 15, కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించ44ుకోవాలని మహిళలకు సూచించారు.

## డెంగ్యూ పై అధికారులు డోర్ టు డోర్ సర్వే చేయాలి

సిద్దిపేట, ప్రజాస్వరం



జిల్లాలో డెంగ్యూ కేసులు అధికంగా నమోదవుతున్నాయని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. డెంగ్యూ కేసులు ఎక్కువ నమోదుఔతున్నాయి. డోర్ టు డోర్ అవేర్నెస్ తీసుకురావాలనీ ఫీవర్ సర్వే నిర్వహించాలని సీరియస్ గా పని చెయ్యాలనీ ప్లేట్ లెట్స్ తగ్గకుండా జాగ్రత్త చర్యలు అలాగే ఎక్కువ మొత్తం లో బ్లడ్ యూనిట్ కోసం మెడికల్ క్యాంపు ఇతరత్ర విద్యా సంస్థలలో బ్లడ్ క్యాంపు నిర్వహించాలని, జిల్లాలోని అర్ఎంపి పైన ల కఠినంగా వ్యవహరించి ఫస్ట్ ఎయిడ్ వైద్యం తప్ప అసాధారణ వైద్యం చేయకుండా నోటీస్ జారీ చెయ్యాలని డి ఎం అండ్ ఎచ్ ఓ నీ ఆదేశించారు.తరుచు చెత్త బండి ద్వారా చెత్త సేకరణ చెయ్యాలని ప్రతి ఇంట్లో నీటి నిల్వలు ఉండకుండా డ్రైడే సక్రమంగా నిర్వహించాలని, డెంగ్యూ సోకకుండా దండోరా వేయించాలనీ అలాగే ఫామ్ ప్లేట్ ముద్రించి గ్రామాల్లో ప్రతి ఇంటింటికీ ప్రచారం చేసి ప్రజల్లో అవేర్నెస్ తీసుకురావాలని డిపిఓ నీ ఆదేశించారు. డెంగ్యూ బారిన పడకుండా అధికారుల సూచనలు పాటించడం ప్రతి పౌరుని బాధ్యతగా భావించాలనీ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో పంచాయతీ అధికారులు, మున్సిపాలిటీలో మున్సిపల్, ప్రభుత్వ విద్యాసంస్థలలో వారానికి రెండు సార్లు ఫ్యాగింగ్ చెయ్యాలని తెలిపారు.జిల్లాలోని అన్ని వాటర్ ట్యాంక్ లు 15 రోజులకొకసారి తప్పనిసరిగా శుభ్రం చెయ్యాలని మిషన్ భగీరథ డిఈ, ఏఈ సూపర్ చెకప్ చెయ్యాలని ఆదేశించారు. అలాగే మిషన్ భగీరథ పంపు హౌస్ లను నీటి శుభ్రతను మానిటర్ చెయ్యాలని ఆదేశించారు. జిల్లాలో వర్షాలు విస్తారంగా కురిసి ఇప్పటికే చెరువులు, కుంటలు నిండాయి. రాబోయే రోజుల్లో సైతం వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని చెరువులు, కుంటల కట్టల పరిస్థితిని చెక్ చెయ్యాలనీ గండ్లు పడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ఇసుక సంచులు అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ మరియు మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. అన్ని తహసీల్దార్ కార్యాలయంలో జెసిబి, ఇసుక సంచులు అందుబాటులో ఉంచుకొని ఎలాంటి ప్రమాదం ఎదురైన వెంటనే అప్రమత్తం కావాలని ఆదేశించారు. అర్ అండ్ బి, పంచాయతీ రాజ్ ఇంజనీర్ అధికారులు లో లెవెల్ వంతేనలను, పురాతన వంతెనలు పర్యవేక్షణ చేసి వంతెన కింద చెట్లు పొదలు తొలగింపు చర్యలు తీసుకోవాలి.వనమహోత్సవ కార్యక్రమంలో అన్ని మున్సిపల్ పరిధిలో వేగం పెంచి వారం రోజుల్లో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఒక్కొకరు ఒక మొక్క నాటి సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో అప్లోడ్ చేసే కార్యక్రమానికి చేపడుతున్నామని అన్ని శాఖల ఉద్యోగులు ఇంట్లో, ఆఫీసు ఆవరణలో ఎక్కడైనా మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు.

## ఉల్లి క్వింటాలు 3,000 రూపాయల మాదిరిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- **నష్టపోయిన ఉల్లి రైతులను ఆదుకోవాలి**
- **దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు ఏపీ రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా.**

దేవనకొండ, ప్రజాస్వరం




ఉల్లి పంటకు మూడు వేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. నాగేంద్రయ్య లు డిమాండ్ చేశారు. సోమవారం రైతులతో కలిసి దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉల్లి పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో ఉల్లి రైతుల కంట కన్నీరే మిగిలిందన్నారు. గత మూడేళ్లుగా ఉల్లి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రకృతి వైపరీత్యాలతో ఒకవైపు, అధిక వర్షాలతో ఒకవైపు రైతులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. ఉల్లి మార్కెట్లో క్వింటా 1200 రూపాయలు ధర లభిస్తుండడంతో పంటల కోసం పెట్టిన పెట్టుబడులు సైతం రాకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మండలంలో అనేక గ్రామాల్లో రైతులు అధిక విస్తీర్ణంలో ఉల్లి పంటను సాగు చేశారని గుర్తు చేశారు. వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారం మండలంలో 4 ఎకరాల్లో ఉల్లి పంటను రైతులు సాగు చేశారని, ఒక ఎకరా ఉల్లిపంట సాగుకు పొలం దున్నకాలు, ఉల్లి విత్తనం నాటు వేయడం, కలుపులు, రసాయనిక, క్రిమిసంహారక మందులు మరియు ఉల్లి పంట కోతకు పెట్టుబడి కింద దాదాపు లక్ష వరకు వస్తుందన్నారు. పాలక ప్రభుత్వాలు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించినప్పుడే రైతులు నిలదొక్కుకుంటారని వారన్నారు. గత రెండు రోజులుగా కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లికి గిట్టుబాటు ధర లేక ఉల్లి రైతులు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలుదారులు సిండికేట్ అయి ఉల్లి రైతులను మోసం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం మరియు అధికారులుకూడా ఏమి పట్టించుకోవడం లేదన్నారు. కావున ఉల్లి రైతులను ఆదుకోవాలని మరియు ఉల్లి పంట క్వింటానికి 3,000 రూపాయల ప్రకారం ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని డిమాండ్చేశారు. కావున ఉల్లి రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.



## కాళేశ్వరం ప్రాజెక్టును మూసేందుకు భారీ కుట్ర

- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్ ఆరోపణ**

హైదరాబాద్, ప్రజాస్వరం

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ సాకుతో చంద్రబాబు, మోదీలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్ ఆరోపించారు. సీబీఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ మీదనే దాడి జరగడం లేదన్న కేటీఆర్.. తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుతంత్రాలకు ఆ ముగ్గురు తెరతీశారని విమర్శించారు.తెలంగాణ గొంతుకగా ఉన్న కేసీఆర్, బీఆర్ఎస్‌లను లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మోదీ, చంద్రబాబు ఎజెండా మేరకు బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రేవంత్ రెడ్డి.. తెలంగాణ ప్రయోజనాలను ఫణంగా పెట్టారని, ఇక్కడి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమేనని అన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలను మోదీ జేబు సంస్థలుగా విమర్శించిన రేవంత్.. 48 గంటల్లోనే ఎందుకు మాట మార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఓ వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అంతా కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార బీజేపీ దుర్వినియోగం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం మోదీ ప్రాపకం కోసం వాటిని ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి చేదుగా అనిపించిన సీబీఐ, రేవంత్‌కు మాత్రం ముద్దొస్తుందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కోరగానే సీబీఐకి అప్పజెప్పడం ఆ రెండు పార్టీల అక్రమ బంధానికి సాక్ష్యం అని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, బంగారు తెలంగాణ నిర్మాతగా చరిత్ర సృష్టించిన కేసీఆర్ మీద విష ప్రచారం చేయాలన్న దుర్మార్గ, రాక్షస ఆలోచనతో రేవంత్ ఉన్నాడని కేటీఆర్ విరుచుకుపడ్డారు. గతంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలినా, సుంకిశాలలో సైడ్ వాల్ కూలినా, వట్టెం పంప్ హౌజ్ కూలిపోయినా, పెద్దవాగు రెండుసార్లు కొట్టుకుపోయినా కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. అప్పుడు రాని జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (NDSA).. మేడిగడ్డ రెండు పిల్లర్లు కుంగితే మాత్రం ఆగమేఘాల మీద వచ్చి తలాతోకలేని రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు.

# టాస్క్ రీజనల్ సెంటర్ లో పలు టెక్నికల్ కోర్సులకు ఉచిత శిక్షణ

- **డిగ్రీ పాసైన అభ్యర్థులు ఈ నెల 2 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**
- **టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జీ టి.కౌసల్య**



**పెద్దపల్లి , ప్రజాస్వరం**

టాస్క్ రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ అందిస్తున్నామని టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జీ టి.కౌసల్య తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లో ఉన్న టాస్క్ రీజనల్సెంటర్ లో పలు టెక్నికల్ కోర్సులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. జావా వెబ్ డెవలప్మెంట్ పైతాన్ సి ,సి ++ ,హెచ్ టి ఎం ఎల్ , సి ఎస్ ఎస్ ,జావా స్క్రిప్ట్, టాలీ విత్ జీఎస్టి, ఆప్టిట్యూడ్ రీజనింగ్ సాఫ్ట్ స్కిల్స్ పై కోచింగ్ అందిస్తామని అన్నారు. జి ల్లాలో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకు లు సెప్టెంబర్ 2 లోపు టాస్క్ సెంటర్ లో రిజిస్ట్రే షన్ చేసుకోవాలని, ఇక్కడ శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశా లు లభిస్తున్నాయని నిరుద్యో గులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 9059506807 నెంబర్ లో సంప్రదించాలన్నారు.



# అడ్డగోలుగా మెడికిల్.. వ్యాపారం

**నిజామాబాద్, సెప్టెంబర్ 1, (ప్రజాస్వరం)**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మెడికల్ వ్యాపారం మేత మేస్తుంది .పల్లె పట్టణాల్లో యదేచ్ఛగా విస్తరిస్తూ నిరుపేదలను నిండా ముంచుతుంది. నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా మెడికల్ షాపులను ఏర్పాటు చేసుకుంటూ అర్హత లేని సిబ్బందితో ఫార్మసీలను నడుపుతూ ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నారు. వారు చెప్పిందే వేధంగా నిరుపేదలను నమ్మబల్కుతూ వేళల్లో డబ్బులు దండుకుంటున్నారు.నిర్వాహకులు వీరిని చనువుగా చేసుకొని భారీ ఆఫర్లు ఇవ్వడం జరుగుతుంది ఇటు నిరుపేదల నుండి కార్పొరేట్ ఆసుపత్రుల నుండి కమిషన్లు దండుకుంటూ వీరికి పనిగా మారింది ఇదంతా జరుగుతున్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉన్న వైద్యశాఖ తనిఖీ అధికారులు తమకేమీ పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తున్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లు ప్రతిపక్షం రోజులకు ఒకసారి మెడికల్ షాపులను తనిఖీ చేస్తూ ఎక్స్పైరీ డేట్ ఉన్న మందులను కనుక్కోవడమే కాకుండా వారు నిర్వహిస్తున్న మెడికల్ షాపుల విషయంలో సూక్ష్మంగా పరిశీలించాల్సి ఉంటుంది ఇదేమి పట్టనట్టుగా మెడికల్ షాపు నిర్వాహకులు అందజేసే మామూళ్లకు అలవాటయ్యారు. పలు ప్రైవేట్ ఆస్పత్రి యజమానాలు ధనార్జన దేంగా పెట్టుకుని ఆర్ఎంపి పిఎంపిలను తమ చేతుల్లో ఉంచుకుంటున్నారు. చిన్న పెద్ద ఆస్పత్రుల్లోని తేడా లేకుండా ముందే ధరలను నిర్ణయించుకుని అవసరం లేని పరీక్షలను రాస్తూ ఇటు డాక్టర్లు అటు ఆర్ఎంపి పిఎంపీలు రోగుల బాధితులను నుండి పెద్ద మొత్తంలో దండుకునే పరిస్థితి నెలకొంటుంది. ఆస్పత్రి లో మెడికల్ షాపుల బిల్లు కట్టాలంటే మెడలో ఉన్న బంగారు ఆభరణాలను అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది రోజురోజుకు శుద్ధి మిరూస్తున్న వీరీ వ్యాపారం కాస్త నిరుపేదలకు శాపంగా మారుతుంది.నిజాంబాద్ జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పల్లెలు పట్టణాల్లో ఇష్ట రాజ్యాంగ మెడికల్ షాపులు వెలుస్తున్నాయి. ఫార్మా సి చేసిన వారే మెడికల్ షాపులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఫార్మాసిస్టులు లేకుండానే ఎవరు పడితే వారి మెడికల్ షాపులో నిర్వహిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు అంతేకా కుండా రిసెప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ నేరుగానే మందులు విక్రయిస్తున్నారు పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇంత జరుగుతున్న డ్రగ్ ఇన్స్పెక్టర్లు మాత్రం తనిఖీలు చేసిన పాపాన పోలేదు ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఏ మందు లు ఇవ్వాలన్న ఏ మందులు వాడాలన్న ఆర్ఎంపి పిఎం పిలదే ఇష్ట రాజ్యాంగ మారింది పల్లెల్లో పట్టణాల్లో ఎక్కడ చూసినా ఆర్ఎంపీ పి ఏం పిలు చెప్పిన మందులే మెడికల్ షాప్ నిర్వాహకులు ప్రజలకు ఇస్తూ దండుకుంటున్నారు అంతేకాకుండా తక్కువ ధర మందులను కూడా ఎక్కువ ధరకు విక్రయించాలంటూ మెడికల్ షాప్ నిర్వాహకులకు ఆర్ఎంపి పి.ఎం.పి వైద్యులు తెలపడంతో ఎక్కువ ధరలకు విక్రయిస్తూ వచ్చిన కమిషన్ ఆర్ఎంపీ పి.ఎం.పి లకు అందజేస్తూ ధనార్జన దేంగా పనిచేస్తున్నారు ఇప్పటికైనా మెడికల్ షాప్ నిర్వాహకులు పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని నిబంధనలను పాటిస్తూ మందులు విక్రయించాలని పలువురు కోరుతున్నారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు వైద్యులు ఆర్ఎంపి పిఎంపీలను గాలం వేసి వారి గుప్పిట్లో ఉంచుతున్నారు పేద ప్రజలను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ఆసుపత్రిలోకి చేర్పిస్తూ కమిషన్ దందా మీద పనిచేసేలా ప్రవేట్ ఆసుపత్రి కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులు దందాను కొనసాగిస్తున్నారు . అంతేకాకుండా ప్రైవేట్ ఆసుపత్రిలో రాసిన మందులను ఆసుపత్రి లోని మెడికల్ లోని కొనుగోలు చేసేలా నిబంధనలు పెడుతూ ధనార్జన ధ్యేయంగా మందులను విక్రయిస్తూ పేద ప్రజల పొట్టగొడుతున్నారని పలువురు మండి పడుతున్నారు. అంతేగాకుండా ఆర్ఎంపీపీ ఎంపీలతో ఒక్కొక్క రోగిని ఆసుపత్రిలో చేర్పిస్తే కమిషన్ దందా మీద ప్రతిరోజు వందల సంఖ్యలో ఆసుపత్రులకు పంపిస్తూ దండుకుంటున్నారు ఎప్పటికైనా వీరిపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపులు వెలుస్తున్న పట్టినట్టు వ్యవహరిస్తున్నారు జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు అధికారులు పల్లెల్లో పట్టణాల్లో ఎక్కడ చూసినా ఫార్మసిస్టులు లేకుండా విశిష్టను లేకుండా మందులు విక్రయిస్తూ దండుకుంటున్నారు దీంతో జిల్లాలోని అన్ని మెడికల్ షాప్ని ర్వాహకులు మామూలు మత్తులిస్తూ అధికారులు తనిఖీలు చేయకుండా ప్రత్యేక ప్యాకేజీలతో ముడుపులు అందజేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు మాత్రం నిద్రమత్తులో జరుగుతున్నారని పలువురు పేర్కొంటున్నారు ఇప్పటికైనా మామూల మత్తును వదిలి ఉమ్మడి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న మెడికల్ షాప్ లపై దాడులు చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మంచిర్యాల ఎస్ బీఐ బ్యాంకులో భారీ కుంభకోణం

- **ఏకంగా రూ.13 కోట్లు కాజేసిన సిబ్బంది! 44 మంది అరెస్ట్.**


**అదిలాబాద్, సెప్టెంబర్ 1, (ప్రజాస్వరం)**




మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బ్రాంచ్ 2లో జరిగిన భారీ మోసం స్థానికంగా సంచలనం సృష్టించింది. బ్రాంక్ క్యాషియర్‌గా పనిచేస్తున్న నరిగె రవీందర్ అనే వ్యక్తి ఏకంగారూ.13 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు, రూ.1.1 కోట్ల నగదు కాజేసి పరారయ్యాడు. ఆగస్టు 22న జరిగిన అంతర్గత ఆడిట్‌లో ఈ విషయం తేటతెల్లమైంది. ఇది జిల్లాలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద బ్యాంకుదోపిడీల్లో ఒకటిగా నిలిచింది. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో చెన్నూరు పట్టణంలో ఒక్కసారిగా హై టెన్షన్ వాతావరణం నెలకొంది.ఎస్‌బీఐ బ్రాంచ్ 2లో 402 మంది ఖాతాదారులకు చెందిన 20.496కిలోగ్రాముల బంగారు ఆభరణాలు మాయమైనట్టు ఇటీవల జరిగిన ఆడిట్‌లో తేలింది. ఈ బంగారం విలువ రూ.12.61 కోట్లు. అంతేకాకుండా రూ.1.10 కోట్ల నగదు కూడా ఆగమైంది. దీంతో మొత్తం మోసంరూ.13.71 కోట్లకు చేరింది. క్యాషియర్ రవీందర్ ఈ మోసాన్ని చివరి 10 నెలల్లో విడతలవారీగా చేపట్టినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఖాతాదారులు బంగారం లోన్‌ల కోసం ఇచ్చిన ఆభరణాలు, నగదు డిపాజిట్‌లను రవీందర్ బ్యాంకు రికార్డుల్లో సరిగ్గా చూపించినా.. గుట్టుచప్పుడుకాకుండా వాటిని తన జేబులోకి మళ్లించుకున్నాడు. ఆ ఆభరణాలను వేరే ప్రైవేటు బ్యాంకుల్లో మళ్లీ తాకట్టు పెట్టి, డబ్బులు దారి మళ్లించినట్టుపోలీసుల విచారణలో తేలింది. ఇలా రోజువారీగా కొంచెం, కొంచెం బంగారు తీసుకెళ్లడం వల్ల ఎవరికీ అనుమానం కలగలేదని పోలీసులు చెబుతున్నారు.రవీందర్ జైపూర్ మండల్‌లోని శెట్ పెల్లి గ్రామానికి చెందినవాడు.బ్రాంచ్‌లో క్యాషియర్‌గా పనిచేస్తూ, ఖాతాదారుల నమ్మకాన్ని దుర్వినియోగం చేశాడు. ఆడిట్ ప్రారంభమైన ఆగస్టు 22నే అతడు ఫోన్‌ను ఆఫ్ చేసి, పరారయ్యాడు. చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో బ్యాంకు మేనేజర్ ఫిర్యాదు. చేసిన అనంతరం తదితర సెక్షన్‌ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మొత్తం తొమ్మిది మంది నిందితులపై కేసు దాఖలైంది. ఇందులో రవీందర్ ప్రధాన నిందితుడు. రామగుండం కమిషనర్ ఆంబర్ కిషోర్ ఝూ,పోలీస్ బృందాలు సీసీటీవీ ఫుటేజ్‌లు, ట్రాన్సాక్షన్ లాగ్‌లు, ఫింగర్‌ప్రింట్ ట్రైల్స్‌ను సేకరించించారు. చెన్నూరు పట్టణంలోని చాలా మంది రైతులు, చిన్న వ్యాపారులు ఈ బ్రాంచ్‌లో బంగారం లోన్‌లు తీసుకున్నారు. రామగుండంలో తీవ్ర దుమారం రేపిన చెన్నూరు ఎస్ బీఐ బ్రాంచ్ అధికారుల కుంభకోణం కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేధించారు. కేసులో కీలక నిందితుడిగా ఉన్న బ్యాంక్ క్యాషియర్ రవీందర్ సహా 44 మందిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులలో బ్యాంక్ మేనేజర్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయ్ తో పాటు పలువురు ప్రైవేట్ గోల్డ్ లోన్ కంపెనీ ఉద్యోగులు ఉన్నారు. నిందితుల నుండి మొత్తం 15.237 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక లక్ష 61 వేల 730 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత వారిని మీడియా ముందు హాజరుపర్చారు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ.. ఆన్లైన్బె ట్టింగ్ కు అలవాటు పడిన ప్రధాన నిందితుడు రవీందర్, తాను పనిచేస్తున్నఎస్ బీఐ లోని 402 గోల్డ్ లోన్ ఖాతాలకు చెందిన 21 కిలోల బంగారు ఆభరణాలను దొంగిలించి వాటిని ప్రైవేటు గోల్డ్ లోన్ కంపెనీలలో తాకట్టు పెట్టినట్లు సీపీ తెలిపారు. ఈ ఆభరణాల తాకట్టుకు పెట్టగా వచ్చిన సొమ్మును రవీందర్.. వారి బంధువులైన 60 మందికి పైగా అకౌంట్లకు బదిలీ చేసినట్టు తెలిపారు. తర్వాత అదే డబ్బును అతను బెట్టింగ్ కోసం వినియోగించినట్టు తెలిపారు.అంతేకాకుండా రవీందర్ మరికొన్ని ఫేక్‌లోన్ అకౌంట్లను కూడా క్రియేట్ చేసి.. సుమారు. 1.58 కోట్లు బ్యాంకు నుండి కాజేసినట్లు గుర్తించారు. నిందితుల నుండి పూర్తిస్థాయి రికవరీ కోసం ప్రయత్నం చేస్తున్నామని.. బాధితులందరికీ న్యాయం చేసేలా కృషి చేస్తామని సిపి భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసును ఛేధించేందుకు ప్రత్యేక బృందాలను నియమించి.. నిందితులను పట్టుకున్నట్టు పోలీసులు తెలిపారు.

# అంతా గోప్యమే

**హైదరాబాద్, సెప్టెంబర్ 1, (ప్రజాస్వరం)**




తెలంగాణ బిజేపీ లో షోకాజ్ నోటీసులు ఇష్యూ హాట్ టాపిక్ గా మారింది. షోకాస్ నోటీసులు పంచాయతీ బిజెపి రాష్ట్ర కార్యాలయానికి చేరింది. బిజెపి రాష్ట్ర అధ్యక్ష జిల్లా పర్యటనలో నేతల మధ్య విభేదాలు బయటపడ్డాయి. అధ్యక్షుడి ముందే బాహా బాహీకి దిగుతున్న జిల్లా నేతలను కంట్రోల్ చేసే పనిలో పడింది రాష్ట్ర నాయకత్వం. ఆ క్రమంలో నోటీసులు ఇచ్చి వివరం తీసుకునే తెలిసే ప్రక్రియకు తెరలేపారు. అలా బిజేపీలో గుట్టు చప్పుడు కాకుండా షోకాస్ నోటీసులు ఇచ్చేసి వివరణలు తీసుకోవటం పార్టీలో తీవ్ర చర్చనియాంశంగా మారింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలో నేతల బాహాబాహీకి దిగుతున్న నేతలు. తెలంగాణ కాషాయ పార్టీలో వర్గపోరు రోజురోజుకు పెరిగిపోతోంది. ఆఖరికి కొత్త రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు సమక్షంలోనే జిల్లా పార్టీ నేతలు బాహాబాహీకి దిగుతున్నారు. ఈ పరిస్థితి చినికి చినికి గాలివానగా మారేలా పరిస్థితి దాపురించిందనే టాక్ నేతల మధ్య నడుస్తోందట. అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించిన తర్వాత జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలోనే నేతల మధ్య వర్గ విభేదాలు బయటపడడంతో పార్టీలో చర్చనీయ అంశంగా మారిందట. వర్గపోరును కట్టడి చేసేందుకు సిద్ధమైన పార్టీ నాయకత్వం. రాష్ట్ర బిజేపీ చీఫ్ పర్యటనలో బయటపడ్డ వర్గ పోరును కట్టడి చేసేందుకు పార్టీ నాయకత్వం నడుము బిగించిందట. వర్గపోరుకు కారణమవుతున్న నేతలకు మూడో కంటికి తెలియకుండా షోకాజ్ నోటీసులను పంపించిందట రాష్ట్ర బిజెపి నాయకత్వం. వారికి సంజాయిషి ఇవ్వాలని రాష్ట్ర నాయకత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో జిల్లాల నుంచి పలువూరు నేతలు హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి క్యూ కట్టారు. నాయకత్వం రాతపూర్వకంగా వారి వివరణ తీసుకుందట. అయితే ఈ ప్రక్రియ మొత్తం గుట్టు చప్పుడు కాకుండా చేపడుతూ ఉండడం గమనార్హం. కాగా వివరణ ఇచ్చేందుకు పలువురు నాయకులు కార్యకర్తలు స్టేట్ ఆఫీస్ కు క్యూ కట్టడంతో ఈ విషయం బహిర్గతమైంది. పార్టీలో రచ్చ కెక్కుతున్న కమిటీ నియామకాల అంశం. కమలం పార్టీలో కమిటీల అంశంపై రచ్చకెక్కుతూ ఉండడం హాట్ టాపిక్ గా మారింది. త్వరలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు జిల్లాల పర్యటనలు చేపడుతున్నారు. శ్రేణుల్లో జోష్ నింపాలని భావించి ఆయన ఈ టూర్లు వేస్తున్నారు. ఎందుకంటే కొత్త కమిటీలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో వారికి ఈ టూర్లతో బూస్ట్ ఇచ్చినట్లు అవుతుందని భావించి ఆయన పర్యటనను కొనసాగిస్తూ ఉండగా పలు జిల్లాల్లో వర్గపోరు బహిర్గతమైంది. రామచంద్రరావు ఎదుటే బాహాబాహికి దిగుతున్నారు. సొంత పార్టీ అయి ఉండి ఒక వర్గం నాయకుడిపై మరో వర్గం నాయకులు విమర్శలు చేస్తూ ఉండడంతో పార్టీ ప్రతిష్ట దిగజారిపోతుంది. అందుకే దీనికి చెక్ పెట్టడంపై రాష్ట్ర నాయకత్వం సమాలోచనలు చేసి నోటీసులు పంపి వారి వివరణ కోరినట్లు తెలుస్తుంది. పెద్దపల్లిలో బహాబాహీకి దిగిన ప్రదీప్ రావు, రామకృష్ణారెడ్డి వర్గీయులు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఇటీవల పెద్దపల్లి జిల్లా పర్యటనకు వెళ్ళారు. అక్కడ దుగ్యాల ప్రదీప్ రావు గుజ్జుల రామకృష్ణ రెడ్డి వర్గీయులు ఒకరిపై ఒకరు పరస్పరం విమర్శలు చేసుకుంటూ బాహాబాహికి దిగారు. అలాగే మహబూబ్ నగర్ పర్యటనలోను రామచంద్రరావుకు ఇదే తరహా అనుభవం ఎదురైంది. ఎంపిడికే అరుణకు వ్యతిరేకంగా సొంత పార్టీ వారు నినాదాలు చేశారు. దానికి తోడు కరీంనగర్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ఎంపి ఈటల రాజేందర్ నడుమ వర్కపోరు. రంగారెడ్డి జిల్లా నేతలపై ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అసహనం నిజామాబాద్లో కమిటీల ఇష్యూ పై ఎంపి ధర్మపురి అరవింద్ అసహనం వ్యక్తం చేయడంతో సదరు వివాదాలకు చెక్పెట్టే దిశగా రాష్ట్ర నాయకత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది నోటీసులు అందుకున్న పెద్దపల్లి బీజేపీ నాయకులు కార్యకర్తలు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చి తమ వివరణను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆర్గనైజింగ్ సెక్రటరీలకు లిఖిత పూర్వకంగా అందచేశారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన దాదాపు ఏడుగురికి ఈ నోటీసులు అందాయి. ఇదిలా ఉండగా పాలమూరు జిల్లా నాయకుడు పార్టీ రాష్ట్ర కోషాధికారి శాంతి కుమార్ సైతం ఇప్పటికే తన వివరణను రాష్ట్ర నాయకత్వానికి రాధపూర్వకంగా అందించినట్లు తెలిసింది. రాష్ట్ర కార్యాలయానికి పలు జిల్లాల పంచాయితీ చేయడంతో గుట్టు చప్పుడు కాకుండా నోటీసులు అందించిన అంశం బయటకు పొక్కింది. ఇంత సైలెంట్ గా షో కాజ్ నోటీసులు ఇచ్చి వారి వివరణ కోరడంతో పార్టీలో తీవ్ర చర్చనీయా అంశంగా మారింది. కాగా త్వరలో మరికొంతమందికి సైతం నోటీసులు అందించే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.




# 2050 నాటికి మరింత గ్రేటర్ గా హైదరాబాద్

**హైదరాబాద్, సెప్టెంబర్ 1, (ప్రజాస్వరం)**

హైదరాబాద్ భవిష్యత్ వృద్ధిని దృష్టిలో పెట్టుకొని.. దాదాపు 30 వేల ఎకరాల భూమి అవసరమని హెచ్ఎండీఏ కమిషనర్, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ ఇటీవల వెల్లడించారు. ఆయన ఢిల్లీలో జరిగిన నరెడ్కో సదస్సులో మాట్లాడుతూ.. నగరాన్ని దీర్ఘకాలికంగా విస్తరించేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. మాస్టర్ ప్లాన్-2050 రూపకల్పన ప్రస్తుతం జరుగుతోందని.. ఇందులో నగర అభివృద్ధి, పారిశ్రామిక జోన్లు, నివాస అవసరాలు, రవాణా సదుపాయాలు అన్నీ సమగ్రంగా చేర్చుతున్నట్లు ఆయన తెలిపారు. తొలి దశలోనే వెయ్యి ఎకరాల భూసేకరణ అవసరమని.. ఇప్పటికే సంబంధిత నోటిఫికేషన్లు జారీ చేశామని చెప్పారు.హైదరాబాద్ రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు రీజినల్ రింగ్ రోడ్డు అత్యంత కీలకం కానుంది. ఇది 350 కిలోమీటర్ల పరిధిలో నిర్మించబడి, ఎన్‌హెచ్‌లను అనుసంధానించి, బయటి జిల్లాలకు వేగవంతమైన రాకపోకలు కల్పిస్తుంది. ఈ రోడ్డు పూర్తయితే రాజధాని నగరంపై ఉన్న ట్రాఫిక్ ఒత్తిడి తగ్గడమే కాకుండా, పరిశ్రమల స్థాపన, గోదాములు, లాజిస్టిక్స్ హబ్‌ల అభివృద్ధికి పెద్ద ఊతమిస్తుంది. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌తో ఈ ప్రాజెక్ట్ సమన్వయం చేయబడుతుందని అధికారులు చెబుతున్నారు.హైదరాబాద్ ఇప్పటికే ఐటీ హబ్‌గా గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. అయితే ఈ వృద్ధి మరింత విస్తరించేందుకు 'ఫోర్త్ సిటీ'(ఫ్యూచర్ సిటీ) అనే కాన్సెప్ట్‌పై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటి వరకు హైదరాబాద్ పరిధిలో హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఫార్మా సిటీ ప్రధాన కేంద్రాలుగా ఉన్నాయి. ఇకపై ఫోర్త్ సిటీ రూపకల్పన ద్వారా ఐటీ, బయోటెక్, ఎడ్యుకేషన్, స్టార్టప్ లాబ్‌లు, గ్రీన్ ఎనర్జీ హబ్‌లను ఒకేచోట కలిపే ప్రణాళిక ఉందని సమాచారం. ఇది పూర్తయితే.. లక్షలాది ఉద్యోగ అవకాశాలు సృష్టించబడటమే కాకుండా.. హైదరాబాద్‌ను సస్టైనబుల్ స్మార్ట్ సిటీ మోడల్గా నిలబెట్టనుంది.హైదరాబాద్ విస్తరణలో రోడ్లతో పాటు పర్యావరణ పరిరక్షణ, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, మెట్రో కనెక్టివిటీ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమని అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని, ఆధునిక పార్కులు, ఆవాస సముదాయాలు, పారిశ్రామిక హబ్‌లు, విద్యా సంస్థలు సమన్వయంతో ఏర్పాటు చేయనున్నారు.

# మాదాపూర్ లోని ఫిజిక్స్ వాలా కాలేజీ లో విద్యార్థుల ఆందోళన

**హైదరాబాద్, ప్రజాస్వరం**

మాదాపూర్ లోని ఫిజిక్స్ వాలా కాలేజీ లో విద్యార్థులు ఆందోళనకు దిగారు. గత నెల రోజులుగా ఫుడ్ పాయిజాన్ అయిన పట్టించుకోవడం లేదని విద్యార్థుల ఆవేదన. ఇప్పటికే పలువురికి హాస్పిటల్ లో ట్రీట్మెంట్తీ సుకుంటున్నారు. ఈ విషయాల్నీ కాలేజీ యాజమాన్యం గొప్యంగా ఉంచుతోంది. మాదాపూర్ లోని హాస్టల్ క్యాంపస్ లో నవ తెలంగాణ విద్యార్థి సంఘం ఆందోళనకు దిగింది. ఆగష్టు 13న సెకండ్ ఇయర్ విద్యార్థి వీరేందర్ వాంతులు, వీరేచనలతో ట్రీట్మెంట్ పొందెతూ మృతి చెందాడు. విరేందర్ మహారాష్ట్ర కు చెందిన విద్యార్థి. మరో విద్యార్థి సూర్య సైతం సూసైడ్ చేసుకొని మృతి చెందాడు. ఫుడ్ లో జంతువుల దంతాలువచ్చిన పట్టించివడం లేదని విద్యార్థుల ఆవేదన.ఫిజిక్స్ వాలా కాలేజీ పై వెంటనే చర్యలు తీసుకోవాలి విద్యార్థుల, విద్యార్థి సంఘాల డిమాండ్. ఒక రోజు వండిన ఆహారం మరో రోజు కూడా వడ్డిస్తున్నారని ఆరోపించారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999